Aum Sri Sai Ram

# Sri Sathya Sai Seva Organisations

ANDHRA PRADESH

Er.S.G.Chalam, B.E.,
State President

Geetanjali, 50-50-28/8
Balayya Sastry Layout,
Seethammadhara,
Visakhapatnam-530 013

CIRCULAR NO: 15

Dt: 15.5.2011

సాయిరామ్!

భగవాన్ దివ్య శ్రీ చరణములకు అనంతకోటి ప్రణామములు.

2011,ఏప్రిల్,24వ తేది రాశీ భూత పరిపూర్ణ ప్రేమ స్వరూపులు భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి దివ్య అవతార మహాభి నిష్క్రమణం, యావత్ భక్త కోటిని నిశ్చేష్టులుగా చేసింది. స్వామి తమ భౌతిక నిష్క్రమణ గురించి అనేక పర్యాయములు బహు విధములుగా సూచించినప్పటికి ప్రపంచం యావత్తూ అనంత విషాదంలో మునిగి పోయింది. స్వామి తమ భక్తులందరూ దీరోదాత్తులుగా వ్యవహరించాలి అని కోరుకున్నారు. అనేక దశాబ్దాలుగా వారు చేసిన బోధనలను ఆచరణ పూర్వకముగా నెరవేర్చాలి అని అభిలషించారు. స్వామి యావత్ ప్రపంచానికి అందించిన ఆదర్శాలను వారి భక్తులందరూ తమ తమ జీవన విధానాలలోనికి అన్వయించుకోవాలి అని సూచించారు. భక్తి, జ్ఞాన, వైరాగ్య సాధనలకు సేవా యోగమే సరి అయిన మార్గము అని ఉద్బోధించారు. భక్తి, జ్ఞాన, కర్మ యోగముల సమన్వయ సమాహార స్వరూపముగా శ్రీ సత్యసాయి సేవా సంస్థలు స్థాపించి, వాటిద్వారా బహుముఖ, బహువిధ సేవలను సమాజంలోని అందరికి కుల, మత, వర్ణ, వర్గములకు అతీతముగా ప్రేమ పూర్వకముగా అందిస్తూ వచ్చారు.

స్వామి ఎల్లప్పుడూ చెప్పే "Be,Do,Tell" అనే సందేశానికి తామే ప్రతీకగా నిలిచి సేవకులకు, భక్తులకు,అనుయాయులకు, అభిమానులకు మరియు యావత్ ప్రపంచానికి " My Life is My Message " అనే ఒక అద్భుతమైన జీవన మార్గ దర్శకమును అందించారు. శ్రీ సత్యసాయి దివ్య అవతార విశేషముల గురించి వ్రాయుటకు సహస్ర బాహువులు సహస్ర వత్సరములు వ్రాసినా సరిపోదు. సహస్ర గళములు శత సహస్ర దినములు వర్ణించినా సరిపోదు. " సత్యసాయి సమో దేవ: న భూతో న భవిష్యతి !! సత్యసాయి సమం సంస్థానం బ్రహ్మండే నాస్తి కించన !! ఎన్ని పూర్వ జన్మల పుణ్య కర్మల విశేషములచే మనమందరము ఈ అద్భుత అవతార దర్శన, స్పర్శన, సంభాషణా భాగ్యములను పొందగలిగాము. మరింత పుణ్య విశేష ఫలము వలన స్వామి స్థాపించిన శ్రీ సత్యసాయి సేవా సంస్థలలో కార్యకర్తలుగా మనగలుగుతున్నాము. శ్రీ సత్యసాయి దివ్యావతార "మహాభి నిష్క్రమణం", మనందరి బాధ్యతను మరింతగా పెంచింది. స్వామి ఆదర్శములను సమకాలీన సమాజంలో మరింత లోతుగా, విస్తృతముగా ఆబాలగోపాలము అందరికి అందించాల్సిన బాధ్యత మనందరి మిద ఉన్నది. అపవాదములకు, కువిమర్శలకు వెరవక, మొక్కవోని భక్తి విశ్వాసములతో, పరిపూర్ణ దీక్షా దక్షతలతో, అంకిత భావముతో, ద్విగుణీకృత ఉత్సాహముతో

Aum Sri Sai Ram

**Sri Sathya Sai Seva Organisations**

ANDHRA PRADESH

**Er.S.G.Chalam**, B.E.,
State President

Geetanjali, 50-50-28/8
Balayya Sastry Layout,
Seethammadhara,
Visakhapatnam-530 013

అనేక కార్యక్రమములను సృజనాత్మకముగా, బహుజన ప్రయోజనకరముగా అందరినీ ఆకట్టుకొనే విధంగా కార్యకర్తలు అందరూ కలసి సేవలు చేయవలసిన సమయం ఆసన్నమయింది. ఐకమత్యము, పవిత్రత, దివ్యత్వములను ( Unity, Purity, Divinity ) ఆచరణ పూర్వకముగా ప్రపంచానికి చూపవలసిన బాధ్యత మన అందరి మీద ఇప్పుడు ఉన్నది. స్వామి యొక్క అవతార లక్ష్యములను పరిపూర్ణముగా సాధించవలసిన బృహత్తర బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్త పైనా ఉన్నది. ఆధ్యాత్మిక విభాగము, సేవా విభాగము, విద్యా విభాగములు అన్నీ సమన్వయముతో ప్రతి భజనమండలి మరియు సేవా సమితి స్థాయి నుండి అనేక విశేష కార్యక్రమములను రూపొందించి, అవిశ్రాంతముగా నిర్వహించవలసిన తరుణము ఆసన్నమయింది.

బాధనుండి బాధ్యతలోకి పయనిద్దాం. స్తబ్ధతనుండి చైతన్యంలోకి ఎగిసి పడదాం. చేయి చేయి కలిపి జన జీవన స్రవంతిని సనాతన, నిత్య నూతన సత్యసాయి పథం లోకి మళ్ళిద్దాం. శ్రీ సత్యసాయి ఆధ్యాత్మిక మహా సామ్రాజ్యాన్ని దశ, దిశలలో విస్తరిద్దాం. శ్రీ సత్యసాయి ఆధ్యాత్మిక సమాజ సేవా సౌగంధికా సుమ సౌరభాలు ప్రతి యింటా పరిమళించేలా ప్రయత్నిద్దాం. ప్రతి ఒక్కరి హృదయంలో శ్రీ సత్యసాయి అధ్యాత్మిక దివ్య జ్ఞాన జ్యోతి ప్రజ్వరిల్లేలా కృషి చేద్దాం. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి దివ్య అవతార వైభవం దిగ్దిగంతలాలలో, శాశ్వత యశశ్చంద్రికలతో, ఆచంద్ర తారార్కము, దివ్య సత్య ప్రభలతో వేలుగొందేలా మనమందరమూ కలసి కృషి చేద్దాం. " Together, let us make Our Life as His Message to the World ". ఈ ఆధ్యాత్మిక సమాజ సేవా మహోద్యమంలో ప్రతి ఒక్క భక్తుణ్ణి ఒక సుశిక్షుతుడయిన కార్యకర్తగా తీర్చి దిద్దే స్ఫూర్తినీ, శక్తినీ, భక్తినీ, యుక్తినీ భగవానుడు మన అందరికీ విశేషంగా అనుగ్రహించాలని భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారిని ప్రార్థిస్తూ, మనమందరమూ శ్రీ సత్యసాయి దివ్య అవతార లక్ష్య సాధనకు పునరంకితమవుదాం......

" The woods are lovely, dark and deep.
But I have promises to keep,
And miles to go before I sleep,
And miles to go before I sleep".

సదా సాయి సేవలో
మీ
చలం

(R)0891-2551624, 5538224, (0) 0891-2569592, 2502582,Cell: 98491-22466
e-mail: sgchalam@yahoo.com

Where ever you are, you are mine - Baba